జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 6 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

# నాణ్యత కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన .

..మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు..

కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే

యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి..

పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలి

7 లో..



## స్ఫూర్తి ప్రదాత బాబు జగ్జీవన్ రామ్

-ఎమ్మెల్సీ శంకర్ నాయక్

2



డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు

## చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయి

అట్టడుగు,అణగారిన వర్గాల వారికి ఎంతో సేవ చేశారు

దేశానికి ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకొచ్చారు

జిల్లా అదనపు కలెక్టర్‌కె.సీతారామారావు

2



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవరావు జయంతి వేడుకలను మండల తాసిల్దార్ ఆంజనేయులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచంద్రరావు, జిపిఓ యాదగిరి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు



# డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయి

## అట్టడుగు,అణగారిన వర్గాల వారికి ఎంతో సేవ చేశారు

## దేశానికి ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకొచ్చారు

## జిల్లా అదనపు కలెక్టర్‌కె.సీతారామారావు






సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు.ఆదివారం డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదుపరి సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్,అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని,మదన మోహన మాలవ్య బెనారస్ యూనివర్సిటీలో ఇంటర్మీడియట్, బెంగాల్లో డిగ్రీ చదివారని మొదట స్వాతంత్ర ఉద్యమం బెంగాల్ నుండి ప్రారంభమైనదని,బాబు జగ్జీవన్ రామ్ బెంగాల్ లో చదువుకోవడం వలన అక్కడి ఉద్యమాలలో దళితులను,అణగారిన ఆట్టడుగు వర్గాల వారిని ఏకం చేసి అనేక ఉద్యమాలలో పాల్గొని వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని,30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో అనేక కీలకమైన పదవులు కార్మిక, వ్యవసాయ, రైల్వే, రక్షణ శాఖలు అనుభవించి ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేశారని,ఇండోపాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అట్టి యుద్ధాన్ని పటిష్టంగా ఎదుర్కొన్నారని,సమాజంలో అట్టడుగు బలహీన వర్గాల వ్యత్యాసం ఉండకూడదని,సమ సమాజ స్థాపన జరగాలని,అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి యొక్క ఆశయాలను,స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు.మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తి అని, సుదీర్ఘకాలం బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, దళితుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేశారని, సుదీర్ఘకాలం మంత్రి పదవిలో పనిచేసి కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని అన్నారు.అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహనీయులని,స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని 50 సంవత్సరాలు ప్రజాజీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించలేదని, దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్,మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటరమణ,ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం, నెమ్మది వెంకటేశ్వర్లు, చల్లమాల నరసింహారావు, డాక్టర్ రామ్మూర్తి,టిఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా,సెక్రటరీ దున్న శ్యామ్,గోపి,అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

### బార్ అసోసియేషన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉప ప్రధానిగా దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని అన్నారు. నిరుపేదల పక్షపాతి అని, సామాజిక సమానత్వం కోసం నిరంతరం శ్రమించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాది చింతకుంట్ల రామిరెడ్డి, ట్రెజరర్ కూడా వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాస్ నాయుడు,చలం, పెద్దబ్బాయి, న్యాయవాదులు ప్రసాద్, వెంకటేష్, బాలాజీ, గంధం శ్రీకాంత్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసమానతల వ్యతిరేక పోరాట యోధుడు జగజీవన్ రామ్

### ద్వారకుంటలో ఘనంగా బాబు జయంతి వేడుకలు

### నివాళులర్పించిన సర్పంచ్ పాలకి సురేష్

**కోదాడ రూరల్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**

భారత మాజీ ఉపప్రధాని, బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాలకి సురేష్ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ,బాబు జగజీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.సమాజంలోని కుల వివక్షకు, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా ఉద్యమంలో పాల్గొని, స్వతంత్రం వచ్చిన తర్వాత 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో అద్భుతమైన సేవలు అందించారని



గుర్తుచేశారు.ముఖ్యంగా 1971 పాక్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉండి, దేశ విజయంలో ఆయన పోషించిన పాత్ర అద్వితీయమని, చరిత్రలో ఆయనొక గొప్ప దళిత నాయకుడిగా నిలిచిపోయారని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వార్డు సభ్యులు వనపర్తి పిచ్చయ్య, శీలం నాగమణి కోటేశ్వరరావు, నాయకులు పాలడుగు జాన్, ఓగ్గు నాగేంద్రబాబు, సుంకరి మల్లేశ్వరరావు, శీలం బజార్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# స్ఫూర్తి ప్రదాత బాబు జగ్జీవన్ రామ్

### -ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ,ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ):**

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తి ప్రధాతని ఎమ్మెల్సీ, టిపిసిసి ఆదివాసి చైర్మన్ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా పట్టణంలోని రామచంద్రగూడ వై జంక్షన్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.40 ఏళ్లు మంత్రి పదవిలో ఉండి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించి, నిమ్నజాతి వర్గాల కోసం సామాజిక న్యాయం జరగటం కోసం కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోప్పుల సైదులు,వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిరుమర్తి కృష్ణయ్య, డాక్టర్ రాజు, ఉబ్బపల్లి కాశయ్య, మొండి కత్తి లింగయ్య,రెమడాల పరిశ్రమలు, దైద సురేష్, పలు ప్రజా సంఘాల కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో :-**



దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో జగ్జీవన్ నిర్వహించిన పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వస్కుల మట్టయ్య, బొప్పని నాగేష్, మచ్చ కొండలు, సంద్ర నాగరాజు, వస్కుల సైదమ్మ, పోతగంటి కాశి, మురళి యాదవ్, దాసరాజు జయరాజు, రవి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

## కోట మైసమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ టౌన్,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లి ఆలయ ఏడవ వార్షికోత్సవాన్ని కమిటీ సభ్యులు ఆదివారం కనుల పండువగ నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తిరోక్క పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షంతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు జరిపారు. అనంతరం కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొడ్రాయి పునః ప్రతిష్ట కమిటీ కమిటీ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వేముల రామయ్య, ఉపాధ్యక్షులుగా భీమయ్య, గంధం పాండురంగారావు, చింతల లింగయ్య, ఆలేటి చిన్న సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కోటా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిలు మంచి కంటి జనార్ధన్, లచ్చి మల్ల రామ్మోహన్, మాదాల ఉపేందర్, కోశాధికారిగా కోటగిరి వెంకటనారాయణ, ప్రదన సలహాదారులుగా సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, పందిరి సత్యనారాయణ, సుంకర నాగయ్య తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# గురువు సిలువేరు సైదయ్య జీవిత చరిత్ర బుర్రకథ ఆవిష్కరణ

**అనంతగిరి ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో భగవద్గీత మందిరంలో గురువు సిలివేరు సైదయ్య లక్ష్మినరసమ్మల జీవిత చరిత్రా బుర్రకథ పుస్తకావిష్కరణ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి రచయిత రిటైర్డ్ ఎండిఓ పుప్పాల కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు కంప్యూటర్ యుగాలు జానపద కళారూపమైన బుర్రకత రూపంలో గురువు సైదయ్య దంపతుల జీవిత చరిత్ర రావడం గొప్ప విశేషం అన్నారు. అనంతరం మాట్లాడుతూ గురువు సైదయ్య ఉపనిషత్తులు భగవద్గీత బోధనను అనర్గళంగా గంటలకు బోధించేవారని ఆయన చరిత్రను ప్రజలకు తెలిసే విధంగా బుర్రకథ రూపంలో రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు సాహితి కళాపీఠం అధ్యక్షుడు సిలివేరు లింగమూర్తి,ఎస్ చంద్రశేఖర్, లింగయ్య,గురునాద ం,కళావతి,భారతమ్మ,గీత తదితరులు పాల్గొన్నారు.



# భారత చరిత్రలో ధ్రువతార బాబు జగ్జీవన్ రామ్ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ):**

భారత రాజకీయ చరిత్రలో ధ్రువతార, అణగారిన వర్గాల ఆశాదీపం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. జగ్జీవన్ రామ్ 119వ, జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారుబీహార్‌లోని ఒక పేద కుటుంబంలో జన్మించిన బాబుజీ వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారన్నారు. అంటరానితనం నిర్మూలనకు, దళితుల, వెనుకబడిన వర్గాల సాధికారతకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అన్నారు. బాబుజీ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైననాయకుడు కాదు,ఆయన ఒక సామాజిక విప్లవకారుడన్నారు. సుమారు 32 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసి, అత్యధిక కాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డు ఆయన సొంతం అని అన్నారు. రక్షణ మంత్రిగా 1971 భారత్–పాక్ యుద్ధంలో మన దేశానికి అఖండ విజయాన్ని అందించడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారుదేశం ఆహార సంక్షోభంలో ఉన్నప్పుడు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా



భారతదేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించారు. నేడు మనం అందరం అనుభవిస్తున్న సామాజిక న్యాయం వెనుక బాబుజీ వంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయన్నారు. ఆయన చూపిన బాటలోనడుస్తూ సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ,కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి నవీన్,డాక్టర్ జాడి రాజు, మొండికత్తి లింగయ్య, పలు కులసంఘాల నాయకులు,కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నాంపల్లి, ఏప్రిల్,05(ప్రజా జ్యోతి):దేశ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు నాంపల్లి మండల కేంద్రంలో వైభవంగా జరిగాయి. ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో ఒక విశిష్ట స్థానం ఆయనది. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, న్యాయం మరియు సామాజిక సమగ్రత కోసం నిరంతరం పోరాడారు. ఆయన ఆలోచనలు మరియు సేవలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని మనం సంకల్పిద్దాం. ఆనాటి అసమానత కుల వ్యవస్థని వ్యతిరేకించిన మహానుభావుడని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, సమాజంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్



నాయకులు బుషిపాక నరసింహ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం చైర్మన్ ఈదే శేఖర్, అడ్వకేట్స్ కోరె కిషన్, కోరె శ్రీనివాస్, ఉపాధ్యాయులు గాదెపాక వేలాద్రి, తిరుమణి శ్రీనివాస్, ఉద్యోగస్తులు కోరె యాదగిరి, కోరే అశోక్,గాదెపాక శ్రీరాములు, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, ప్రజా సంఘాల నాయకులు గిరి స్వామి, సుదర్శన చారి, రాజు, సురేందర్,రాంబాబు, గాదెపాక సంజీవ, కొండల్, గాదెపాక ప్రవీణ్, పెరుమాండ్ల వెంకటయ్య, ఏదుళ్ళ యాదగిరి, నరేష్, ప్రశాంత్, గడ్డం అంజి, యాదయ్య నాయకులుపాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు నేటి రాజకీయ నాయకులకు మార్గదర్శకం: పాస్టర్ మాడుగుల సుందర్రావు

**కోదాడ టౌన్,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని పాస్టర్ మాడుగుల సుందర్రావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని చాపల మార్కెట్ ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. జగ్జీవన్ రామ్ తన రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. నేటి రాజకీయ నాయకులు ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశానికి సేవ చేయాలనే తపనతో జగ్జీవన్ రామ్ నిరంతరం ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, ప్రజాసేవ పట్ల అంకితభావం ప్రతి నాయకుడికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంధం పాండు, కుర్రి నాగరాజు, మాడుగుల రాహుల్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, ఆర్ ఐ జానకిరామ్ రెడ్డి పాల్గొన్నారు.



# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి: కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం

**ఆత్మకూర్ మార్చ్ 5. (ప్రజా జ్యోతి)**

గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి చెందిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై జరిగిన దాడిని ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన గుండా రౌడీలు క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల్లో అభివృద్ధి,ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం సరికాదన్నారు. 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ కృషిని గుర్తించి ప్రతి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆయన ఫోటో పెట్టి గౌరవించాలని హితవు పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో అయితే రేవంత్ రెడ్డి స్థితి భిన్నంగా ఉండేదని వ్యాఖ్యానించారు. పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనబెట్టి కేసీఆర్ కుటుంబం అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీపై దృష్టి పెట్టడం వారి చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. 1969 తెలంగాణ



ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పాలనలో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయితే కేసీఆర్ శాంతియుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించారని తెలిపారు. ఇకపై బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు లేదా కార్యకర్తలను కేసులతో ఇబ్బంది పెట్టే చర్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా నిలబడలేదని కూడా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, లోడి శ్రీనివాస్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, నాతి రాజు గౌడ్, గట్టు శంకర్, వార్డు మెంబర్ విశాల్, కోరే బీరప్ప, మజ్జిగ రాంబాబు, బూడిద వెంకన్న, లోడి మధు, కదిరే దశరథ, కొమ్మరాజుల శ్రీను, పంజాల రాజు, మల్గ క్రాంతి, నాతి బిక్షపతి పాల్గొన్నారు.

# అప్రమత్తతే శరణ్యం..

**-తారెత్తిస్తున్న ఎండలు**

**-ఆస్పత్రుల్లో పెరుగుతున్న ఓపీలు**

**-జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**

**నిడమానూరు, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**

భానుడి భగభగలతో పగటి ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. ఉదయం 08 గంటల నుంచే ఎండ తీవ్రత



అధికంగా ఉండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ వారం వరకు సరైన రక్షణ చర్యలు తీసుకోవాలని వాతావ రణశాఖ సూచించడంతో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ఆస్పత్రులపాలు కాకతప్పదని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే రాత్రి వేళల్లో చల్లటి గాలుల మూలంగా వాతావరణంలో మార్పులు చేసుకుని ప్రధానంగా గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా ఆస్పత్రుల్లో ఓపీల సంఖ్య ఎక్కువవుతోంది.

**-ఆరోగ్యంపై ప్రభావం..**

ఎండాకాలంలో చిన్నపిల్లలు, వయసు పైబడిన వారు ఎక్కువగా డీహైడ్రేషన్ కు గురవుతుంటారు. వాతావరణంలో వచ్చే మార్పులను తట్టుకునే శక్తి ఉండకపోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతుండగా.. గంటకోసారి నీళ్లు లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు వంటి పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి పెరిగి ఎండ తీవ్రత నుంచి తప్పించుకునే అవకాశం ఉంది. ఉదయం ఎండలు, రాత్రి చల్లటి గాలుల ప్రభావంతో చిన్నా రుల్లో విరోచనాలు, దగ్గు, జలుబు, జ్వరం, వృద్ధుల్లో జ్వరంతో పాటు ఒళ్లు, కీళ్ల నొప్పులు, శ్వాసకోస, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు కనిపిస్తుండగా సమీపంలోని వైద్యులను సంప్రదించడం మేలు.

**-తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఎండ త్రీవతను దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ, భవన నిర్మాణ, వ్యవసాయ కార్మికులు ప్రతి రోజు ఉదయం 11 గంటలకు పనులు పూర్తి చేసుకోవడం లేదా సాయంత్రం 4 గంటల తర్వాత పనులు చేసుకుంటే ఉత్తమం.

-ఎండ తగలకుండా టోపీలు, ముఖానికి కర్చీఫ్ లేదా కండువా కప్పుకోవడంతో పాటు నీడపట్టున ఉండాలి. లూజు దుస్తులు ధరించాలి.

-పనిచేస్తున్న సమయాన తలనొప్పి, కళ్లు తిర గడం, నీరసంగా ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

**-ద్రావణాలు ఎక్కువగా తీసుకోవాలిః- నిడమానూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ రమ్య**

వేసవిలో ఎండదెబ్బ తగలకుండా ఎక్కువ శాతం ఓఆర్ఎస్, మంచినీరు, మజ్జిగ, పండ్ల జ్యూస్ తీసుకుంటే మంచిది. ముఖ్యంగా చిన్నారులను కూలర్లకు దగ్గరగా పడుకోపెట్టకూడదు. టూర్లకు వెళ్లే వారికి జాగ్రత్తలు తప్పనిసరి వాంతులు, వీరోచనాలు వంటి లక్షణాలు ఉన్నట్లయితే వైద్యులను సంప్రదించాలి. -జాగ్రత్తలు అవసరం.. నిడమానూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరవింద్ కుమార్ ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో బయట తిరగకూ డదు. పనిచేస్తున్న సమయం లో అప్పుడప్పుడు నీడలో విశ్రాంతి తీసుకోవాలి. ఎప్పు డైన శరీరం డీహైడ్రేషన్ కు గురైనట్లు తేలితే పండ్ల రసం, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలు తీసుకోవడంతో పాటు వైద్యులను సంప్రదించాలి.



# వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల కార్యక్రమం



**అనంతగిరి ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)**

అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో దివంగత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఉప ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు, నేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, గుండ్లపల్లి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణు, మేళ్ళచెర్వు జకరయ్య, మేళ్ళచెర్వు వీరబాబు,మేళ్ళచెర్వు యేసు,ఆకారపు కిరణ్ ,నేరెళ్ళ నాగేశ్వరరావు, బుర్రా వెంకటేశ్వర్లు, మేళ్ళచెర్వు జ్ఞానసుందర్, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ ,సతీష్, నాగరాజు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**హాలియా,ఏప్రిల్5(ప్రజా జ్యోతి)**

స్వాతంత్ర్య సమరయోధుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్119 వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారి ప్రక్కన ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు,మజహార్ మొహియుద్దీన్,చిట్టిపోలు కరుణా సాగర్,మహమ్మద్ బాబుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు,గడ్డం రమణయ్య,పొదిల కృష్ణ గార్లపాటి గోవర్ధన్,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,షేక్ అన్వరుద్దీన్,పాంపాటి శ్రీను, హనుమంతరావు,సింగారపు నగేష్,నయీం,పోలే మధుసూదన్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం**

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**భువనగిరి,ఏప్రిల్ 5**

(ప్రజాజ్యోతి)ఆదివారం బాబు జగ్జీవన్ రామ్,119వ జయంతి వేడుకల,సందర్భంగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి జాగ్ జీవన్ రాం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు,అర్పించిన పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ఎదుర్కొని దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన బాబుజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. దేశానికి,స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దళితులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న



వివక్షను రూపు,మాపేందుకు ఆయన పార్లమెంటు లోపల,బయట నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు.సామాజిక న్యాయం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా అణగారిన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటంలో ఆయన కీలక పాత్ర పోషించా రని వివరించారు.దేశం కరువు కాటకాలతో అలమటిస్తున్న తరుణంలో,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ చూపిన చొరవ అద్వి తీయమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల




వెంకటేష్ గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ దళిత నాయకులు బట్టు రాం చంద్రయ్య,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా టవర్ బజార్ రహదారులు

## 19వ వార్డులో నరకప్రాయంగా ప్రయాణం

## పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం,అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి

## కునారిల్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ, కంపుకొడుతున్న కాలనీలు

## ప్రమాదాలకు నిలయంగా మారిన గుంతలు, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**కోదాడ టౌన్,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ అభివృద్ధి కాగితాలకే పరిమితమవుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టణాన్ని సుందరీకరిస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ముఖ్యంగా కోదాడ పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని టవర్ బజార్



ప్రాంతంలో అంతర్గత రహదారులు అత్యంత దయనీయంగా మారాయి. గుంతలమయమైన రోడ్లు, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు.?ప్రాణసంకటంగా ప్రయాణం.టవర్ బజార్‌లోని ప్రధాన అంతర్గత రహదారులు నాణ్యత లోపంతో పూర్తిగా విచ్ఛిన్నమయ్యాయి. సిమెంట్ రోడ్ల అంచులు విరిగిపోయి, రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణించాలంటే భయం గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డు మధ్యలో ఉన్న పెద్ద పెద్ద గుంతలు కనపడక ప్రమాదాలకు నిలయంగా మారాయి. గుంతల్లో కార్లు దిగబడిపోయి, ముందు భాగాలు విరిగిపోతున్నాయి. సస్పెన్షన్, అలైన్‌మెంట్ దెబ్బతినడం, బంపర్లు ఊడిపోవడం వంటి సమస్యల వల్ల వాహనదారులు భారీగా ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. సామాన్య ప్రజలు కష్టపడి కొనుక్కున్న వాహనాలు ఇలా అధికారుల నిర్లక్ష్యం వల్ల డ్యామేజ్ కావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ గుంతలు కనబడక అనేకమంది వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి.

**కంపుకొడుతున్న పరిసరాలు, ప్రబలుతున్న వ్యాధులు:**

రోడ్ల పరిస్థితి ఒకెత్తయితే, డ్రైనేజీ సమస్య మరో ఎత్తు. రోడ్ల పక్కన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు సాఫీగా వెళ్లక నిలిచిపోతోంది. ఎక్కడికక్కడ మురుగు నీరు నిల్వ ఉండటంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది. దీనికి తోడు రోడ్ల ఇరువైపులా చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది. దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగి, స్థానికులు డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, ఈ లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వార్డు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల సానుకూల నిర్ణయం కోసం ఎదురుచూపు:**

19వ వార్డులోని ఈ మౌలిక సదుపాయాల సమస్యలపై మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు వార్డు కౌన్సిలర్ ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించి, ప్రాధాన్యత క్రమంలో ఈ రోడ్ల మరమ్మతులు పూర్తి



చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు ప్రారంభిస్తారని టవర్ బజార్ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# యోగాతో ఆరోగ్యం.. ఆరోగ్యం ఉంటే అభివృద్ధి..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ,ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ):**






అభివృద్ధి చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని.. ఆరోగ్యంగా ఉండాలంటే యోగ అవసరమని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆదివారం పట్టణంలోని యోగ క్లబ్ లో ' హ్యాపీసండే ' కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానికులు యోగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణానికి వివిధ పనుల రిత్యా నిత్యం 30 నుంచి 50 వేల మంది ప్రజలు వస్తూపోతున్నారని, ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగిందని రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం త్వరితగతిన చేపట్టాలని పలువురు కోరారు. అదేవిధంగా యోగా కేంద్రానికి పట్టణంలోని బీసీ భవన్ బిల్డింగ్ సమీపంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ కమిషనర్ లు సానుకూలంగా స్పందించారు. ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, కౌన్సిలర్లు పుట్టపాక శ్రీనివాస్, ఆర్క్ శ్రీజ, దైద స్వప్న, తిరుమలగిరి గీత, సోమ గాని చంద్రకళ, యోగా నిర్వాహకులు గుడిపాటి కోటయ్య, కంచర్ల వెంకన్న, పైడిమర్రి సురేష్, పోలిశెట్టి లక్ష్మయ్య, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కొండూరి రాజప్పు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు లయన్స్ క్లబ్ నిరంతరం సహకారం...




**నూతనకల్..ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**

పేద ప్రజలకు లయన్స్ క్లబ్ నిరంతరం సహకారం అందిస్తుందని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బందు కృష్ణయ్య నాగం సుధీర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతనకల్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లబ్ బలోపేతానికి సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యు రవీందర్ సాబాది వెంకటరెడ్డి డాక్టర్ షేక్ నాగుల్ మీర ఏలేటి నారాయణరెడ్డి మేడిపల్లి శ్రీనివాస్ డాక్టర్ కటకం అనిల్ కుమార్ షేక్ యాకుబ్ అలీ గోపి యాదగిరి తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

**నూతనకల్.. ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని చిన్ననెమిల ఎక్స్ రోడ్ లోని సాయి సిద్ధార్థ ఫంక్షన్ హాల్ లో శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ పాఠశాలలో పదవ తరగతి చదివిన (1997-1998 బ్యాచ్) విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను,అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని అమితానందాన్ని పొందినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపా రవికుమార్, ప్రధానోపాధ్యాయులు రావుల హనుమంతు,భయ్యా లింగయ్య, జిబిలికపల్లి రాములు,జలగం ఏక స్వామి,దండ సురేందర్ రెడ్డి, దుర్గారావు,కాస వాసు,సూరారపు మల్లయ్య, సూరారపు వెంకన్న,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో మానసిక ప్రశాంతత



**హాలియా,ఏప్రిల్5(ప్రజా జ్యోతి)**

యోగా సాధనతో మానసిక శారీరక సమస్యలను పూర్తిగా అధిగమించి ప్రశాంతత పొందవచ్చని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.హాలియా పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయంలో ఆదివారం ప్రజా పాలన 99 రోజుల కార్యచరణలో భాగంగా హ్యాపీ సండే-ఫన్ డే కార్యక్రమం యోగా గురువు సైదులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినిలకు యోగాసనాలు సూర్య నమస్కారాలు పై శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా చైర్మెన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి యోగ ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినిద్దీన్,పిల్లి ఆంజనేయులు, ఎడవల్లి రంజిత్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, ప్రిన్సిపాల్ మున్సిపల్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కోట యాదమ్మ దశదినకర్మకు రాజకీయ ప్రముఖుల నివాళి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

మండలంలోని కనుముక్కుల గ్రామంలో మాజీ జెడ్పిటిసి జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి మాతృమూర్తి కోట యాదమ్మ దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పాడి పరిశ్రమ శాఖ కోఆపరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు బత్తుల శ్రీశైలం గౌడ్, పగిళ్ల రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మైపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి యాదవ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, నాయకులు పేట శేఖర్, రంగ విశ్వనాథ్, ఉపేందర్ రెడ్డి, నోముల ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు హాజరై కోట యాదమ్మకు నివాళులు అర్పించారు.



# ఫ్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సర్పంచ్ భద్రమ్మ హనుమా నాయక్**

చివ్వెంల ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని పాండ్యా నాయక్ తండ సర్పంచ్ ధరావత్ భద్రమ్మ హనుమా నాయక్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని అక్రమంగా చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.మండల కేంద్రంలో గిరిజన గ్రామానికి చెందిన సర్పంచ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం వారికి నచ్చక మా ఫ్లెక్సీ నీ అకారణంగా



అక్రమంగా దౌర్జన్యంగా చింపి వేశారని ఆరోపించారు.అలాగే సర్పంచ్ ఎన్నికలలో మండల లో భారీ మెజార్టీతో గెలిచిన సర్పంచ్ పై కావాలనే మండలానికి చెందిన కొంతమంది బిఆర్ఎస్ నాయకులు చింపి వేశారని ఆరోపించారు.గిరిజన గ్రామానికి చెందిన సర్పంచ్ మండల కేంద్రంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయవద్దు అని అంటూ చింపిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమకు స్వతంత్రంగా జీవించే హక్కు, తమకు లేదా అందరికీ ఉంటుందని అవి ప్రతిపక్ష పార్టీల నాయకులకు నచ్చక మా ఫ్లెక్సీలను చింపేసి ఉంటారని వారు పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో జుబ్లక్‌పల్లిలో నాభి శిల తృతీయ వార్షికోత్సవం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

మండలంలోని జుబ్లక్‌పల్లి గ్రామంలో నాభి శిల తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై నాభి శిలకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర కావ్య వెంకటేశం, ఉప సర్పంచ్ ఆర్ల లింగస్వామి యాదవ్, వార్డు సభ్యులు ముమ్మిడి నరసింహ చారి, మీసాల నర్మద కృష్ణ పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి సుభాష్, రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ నాయకులు పోచంపల్లి రమణారావు తదితరులు హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



# కేసీఆర్ గారి క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడికి నిరసన

**ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి**

**ఆలేరు ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) ఎమ్మెల్యే క్యాంప్



కార్యాలయంపై నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ.. ఆదివారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మరియు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదని, కేసీఆర్ గారి కార్యాలయంపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని, ఇటువంటి భౌతిక దాడులకు తాము భయపడేది లేదని ఆమె హెచ్చరించారు. తక్షణమే దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్లు బీజని కళ్యాణి మధు, కొమ్మల మౌనిక హరీశ్, ఆడేపు బాలస్వామి, కటకం మల్లేష్, పత్తి వెంకటేష్, జూకంటి శ్రీకాంత్ కుతాటి అంజన్, కుండే సంపత్, జాషువా, సిరిగిరి విద్యాసాగర్, ఫయాజ్, బాలరాజు, మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా రాయల్ సురభి హౌసింగ్ కాలనీ వెంచర్ ప్రారంభోత్సవం.. మహమ్మద్ బషీరుద్దీన్

నల్గొండ ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): నల్గొండ పట్టణ సాగర్ రోడ్ లో గల డాన్ బోస్కో స్కూల్ సమీపంలో ఆదివారం రాయల్ సురభి హౌసింగ్ వెంచర్ కాలనీ, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి నిర్వాహకులు మహమ్మద్ బషీరుద్దీన్, మహమ్మద్ అజారుద్దీన్ లు ప్రారంభించి మాట్లాడారు.. ఈ సందర్భంగా రాయల్ సురభి హౌసింగ్ కాలనీ వెంచర్ అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో నూతనంగా రూపొందించబడిందని, అతి తక్కువ ధరలకు కస్టమర్లకు అందుబాటులో ఉంటాయని, ఈస్ట్ నార్త్ కార్నర్ బిట్లు 12,500 గజానికి, పడమర దక్షిణం ఉత్తర, దిక్కులలో ఉన్న ప్లాట్లకు 11,500 వేల ఐదు వందల రూపాయలు గజముకని అంతేకాకుండా ఈనెల రూపంలో ప్లాట్లు కొన్నట్లయితే పూర్తిగా రిజిస్ట్రేషన్ ఉచితమని మాట్లాడారు. ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సురభి వెంచర్ కాలనీ నిర్వాహకులు, పట్టణ గ్రామీణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యత కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ...మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

**రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు..**

**కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి..**

**పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలి**

నల్గొండ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి ప్రతినిధి)





రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్" ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తూర్పురబట్టే యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ నెల 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల సందర్భంగా చిట్యాల మండలం, ఉరుమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. రబీలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనాలని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని, అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశురాం తదితరులు ఉన్నారు.



# అణగారిన వర్గాల ఆశా కిరణం... బాబు జగ్జీవన్ రామ్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

## జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశం

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు...

## సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

## జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్

**నల్గొండ ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

సామాజిక సమానత్వానికి కృషిచేసిన మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా



నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత దేశంలో అణగారిన వర్గాల ఆశా కిరణం బాబు జగ్జీవన్ రామ్ అని, చిన్న వయసులోనే స్వాతంత్ర సమరంలో పాల్గొని భారత దేశ స్వాతంత్రానికి కృషి చేశారని, దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని , కార్మిక , రక్షణ ,వ్యవసాయ శాఖ మంత్రిగా ఎన్నో విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం దేశానికి గొప్ప సందేశమని, ఆయన ఆశయాలు ఆదర్శం గా తీడుకొని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వారి ఆశయాలకు ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు .22 ఏళ్లకే స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని కృషి





చేశారన్నారు. కార్మిక చట్టాలను తీసుకురావడమే కాకుండా, ఇండో –పాక్ యుద్ధంలో చతుతను చాటారని తెలిపారు.చదువు కుటుంబానికి, సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులు ఆలోచించాలన్నారు. ఉన్నత చదువులు చదవాలని, సమాజాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాదో ఆలోచించాలని, ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, హాస్టళ్లలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని ఉపయోగించుకోవాలని, సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చెప్పారు.డిప్యూటీ మేయర్ అమీర్ అలీ,రెవెన్యూ ఆధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, విశ్రాంత చోల్లేటి ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు వున్న కైలాస్ నేత, మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య, మార్పాక నరేందర్, పెరికా షణ్ముఖ కుమార్, పాలడుగు నాగరాజు, కవితా రాణి, గోలి ఏడుకొండలు, పెరిక స్వాతి, శ్రీనివాసరావు, కత్తుల షణ్ముఖ కుమార్, జగన్ కుమార్ ,బుర్ర సుధాకర్ ,కత్తుల సంజీవయ్య, అవుట రవీందర్, చక్కిలం రామరాజు, పెరిక శెట్టి,దుప్పల లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, ధనలక్ష్మి ,సైదులు, కాటం శివ తదితరులు మాట్లాడారు..ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంతకుముందు మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎన్ జి కళాశాల వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.



# మన్నూర్ ఆధ్వర్యంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు యువ నాయకుడు,ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ అధ్యక్షతన కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు,రాజు,నసీర్, భవాని, మనో,అలీ, విష్ణు, కీర్తి సురేష్,శ్రీను, సత్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు అనూహ్య స్పందన



**పెన్‌పహాడ్ మండలం ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని నారాయణ గూడెం మరియు నాగులపహాడ్ గ్రామాలలో యశోద ఆసుపత్రి సోమాజిగూడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 482 మంది ప్రజలు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొని వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఈ హెల్త్ క్యాంపును నారాయణ గూడెం సర్పంచ్ నాతాల నాగరాణి -- జానకిరామ్ రెడ్డి మరియు నాగులపహాడ్ సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించింది.

క్యాంపులో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, ఆంకాలజీ విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు హాజరైన వారిలో 90 శాతం మందికి పైగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. గ్రామాల్లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం, వయస్సు పెరగడం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయని వైద్యులు సూచించారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ జన్మదిన వేడుకలు

**మఠంపల్లి ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)**

భారత మాజీ ఉపప్రధాని, కార్మిక శాఖ మంత్రి, దళితజాతి ఆణిముత్యం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లోని ఎంపిడిఓ సమావేశ మందిరంలో డాక్టర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంపిడిఓ జగదీష్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించడంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తో పాటు జగ్జీవన్ రామ్ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు,సహాయకార్యదర్శి కాంపటి సందీప్,యంఆర్పియస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు,పంచాయతీ కార్యదర్శి పొట్టేపంగు మట్టయ్య,సేవాలాల్ సేన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు నాయక్, బిజెపి యస్సి విభాగం మండల అధ్యక్షులు ఆరాల సైదులు, గోలి లచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ పీఠం.. బీజేపీ-బీఆర్ఎస్ కూటమి కైవసం

**నిర్మల్ జిల్లా,**

ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. ఆ మున్సిపాలిటీ పీఠాన్ని బీజేపీ–బీఆర్ఎస్ కూటమి కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కార్పొరేటర్ అంకం మౌనిక ఎన్నికవగా, వైస్ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ షోయబ్ ఎన్నికయ్యారు. అంతకముందు.. ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా శనివారంనాడు కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే బొజ్జు పటేల్, కాంగ్రెస్ కౌన్సిలర్లు.. అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో సమావేశం మధ్యలోనే ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. దీంతో అధికారులపై ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు ఆగ్రహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే వ్యతిరేక నినాదాలతో ఆందోళన చేపట్టారు. ఇక.. ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 కౌన్సిలర్ స్థానాలు ఉండగా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ – 4, బీజేపీ – 4, కాంగ్రెస్ – 3 స్థానాల్లో గెలుపొందగా.. స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు. స్వతంత్ర అభ్యర్థి, ఎక్స్ అఫీషియో ఓటుతో కాంగ్రెస్ బలం ఐదుకు పెరిగింది. దీంతో ముందుగా ఛైర్మన్ ఎన్నిక వేళ బీజేపీ అభ్యర్థిగా మౌనిక పేరును అధికారులు ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బొజ్జు అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందుగా ఆమె పేరును ప్రతిపాదించడాన్ని తప్పుబడుతూ ఆయన ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్య ఛైర్మన్ ఎన్నికను అధికారులు ఆదివారానికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలం చేశాం...

**ఓ విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చేశాం: ఇరాన్**

తమ భూభాగంలో అమెరికా చేపట్టిన ఓ రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామని ఇరాన్ ప్రకటించింది. ఈ ఆపరేషన్ సందర్భంగా ఒక సీ–130 రవాణా విమానంతో పాటు రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ఇరాన్ రివొల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) సంచలన ప్రకటన చేసింది. అమెరికా చేపట్టిన ఈ చర్య పూర్తిగా విఫలమైందని ఇరాన్ సైనిక కమాండ్ పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు మరణించినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. అయితే, ఈ ఆపరేషన్ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైందని, తమ పైలట్‌ను విజయవంతంగా రక్షించుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. గత శుక్రవారం ఇరాన్ కూల్చివేసిన తమ ఎఫ్–15ఈ యుద్ధ విమానంలో తప్పిపోయిన రెండో పైలట్‌ను (కల్నల్ ర్యాంక్ అధికారి) సురక్షితంగా కాపాడినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికా సైనికుడు కూడా గాయపడలేదని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టులో పేర్కొన్నారు. శుక్రవారం నాడు మధ్య ఇరాన్‌లో అమెరికాకు చెందిన ఎఫ్–15ఈ యుద్ధ విమానం కూలిపోయింది. అందులోని ఇద్దరు పైలట్లలో ఒకరిని వెంటనే రక్షించగా, రెండో పైలట్ కోసం అమెరికా ప్రత్యేక దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే అమెరికా విమానాలను కూల్చివేశామని ఇరాన్ చెబుతోంది. ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో శత్రు విమానాలు మంటల్లో కాలిపోతున్నాయని ఇరాన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ డ్రోన్‌ను కూడా కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలతో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇదే సమయంలో మరో అమెరికా యుద్ధ విమానం ఏ–10ను కూడా కూల్చినట్లు వార్తలు వస్తుండటం గమనార్హం.

# బట్టలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చను

**తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదు**

**బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్**

**హైదరాబాద్,**

బట్టలు మార్చినంత ఈజీగా తాను పార్టీలు మారను అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారు. నేటికి బీఆర్ఎస్ నుంచి తనను కేసీఆర్ మెడ పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బీఆర్ఎస్ నిరంకుశ విధానాలు నచ్చకనే.. తాను బయటకు వచ్చానన్నారు. అదే విధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి లాంటి నేతలు సైతం ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. ఏ పార్టీలో అయినా పోటీ ఉంటుందని ఎంపీ ఈటల అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఏదో ఆశించి పార్టీ మారినట్లు కొంత మంది తనపై ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ తప్పు అని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఈ సందర్భంగా ఈటల గుర్తు చేసుకున్నారు. రాజేంద్ర నీలాంటి పొటెన్షియల్ ఉన్న లీడర్ తమ పార్టీలోకి రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. పార్టీ మారే విధానంలో తాను చేసింది కరెక్ట్ అనుకోవడం లేదని ఎంపీ ఈటల అభిప్రాయపడ్డారు. కానీ అప్పటి పరిస్థితుల్లో పార్టీ మారక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. తాను నిత్యం సోషల్ మీడియాలో ఉండే వ్యక్తిని కాదని.. ప్రజలతో ఉండే మనిషినని చెప్పారు. పార్టీ నుంచి బయటకు పంపే క్రమంలో తనను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని.. వాటిని ఎప్పటికీ మరచిపోలేనని చెప్పారు. ఆనాడు కేసీఆర్ చేసిన నియంత పోకడలన్నీ సమాజానికి తెలిశాయన్నారు. మొత్తం వ్యవస్థను చేతిలో పెట్టుకొని తనను అత్యంత దారుణంగా అవమానించారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్లీ తాను అదే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తాననే ప్రచారం సాగుతోందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లాల్లో కొత్తగా జీవన్ రెడ్డి, తాను, బొడిగె శోభ తదితరులు టీఆర్ఎస్‌లోకి వెళ్లారనే పిచ్చి ప్రచారం సాగుతోందని ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇరవై ఏళ్ళ పాటు బీఆర్ఎస్‌లో ఉన్నానని, దీంతో సహజంగానే ఆ పార్టీలోని నేతలతో తనకు పరిచయాలు ఉంటాయని పేర్కొన్నారు. తన క్యారెక్టర్ మొత్తం ప్రజల వద్ద కించపరిచే ప్రయత్నం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తనను అభిమానించే చాలా మంది ఈటెల రాజేందర్ లాంటి లీడర్ బీఆర్ఎస్ పార్టీలోకి వెళితే బాగుంటుందనే ఒక చర్చ సైతం సాగుతోందన్నారు. ఇలా అని తాను అనడం లేదని.. కేవలం చర్చ మాత్రమేనని ఈ సందర్భంగా రాజేంద్ర క్లారిటీ ఇచ్చారు. ఈ చర్చను ఆపాల్సిన అవసరం, బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు మినహాయిస్తే మిగిలిన ఆరుగురు ఎంపీలు ఇకపై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా పని చేస్తామని ఈటల పేర్కొన్నారు.

# ఏ ఎన్నికలు జరిగినా.. ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం: టీ బీజేపీ చీఫ్

జనగామ,

రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో జరిగిన బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఆదివారం జనగామలో టీ బీజేపీ చీఫ్ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని విధాల ఈ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.